విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మాతా శిశు మరణాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో మాతా శిశు మరణాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో మాతా శిశు మరణాలపై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన మాతా శిశు మరణాలకు సంబంధించిన వివరాలను పూర్తి స్థాయిలో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలకు సంబంధించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిరంతరం వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసర మైన మందులను సకాలంలో అందజేయాలన్నారు. ప్రధానంగా హైరిస్క్ గల గర్భిణులను ముందుగానే గుర్తించి వారికి అవగాహన కల్పించి సురక్షితమైన ప్రసవం జరిగేలా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు సమన్వయంతో పనిచేసే గర్భవ తులకు సకాలంలో మందులు, వ్యాక్సిన్లు, పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భిణీల ఆరోగ్య స్థితిగతులపై ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, ఐసిడిఎస్ పీడీ సౌజ న్య, డిపిహెచ్ఎన్ఓ భూలోకమ్మ, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి లోనే మహిళలకు ప్రాధాన్యత: మాజీ జడ్పి చైర్మన్

విశాలాంధ్ర- ఉదయగిరి: భారత దేశం లోని మొట్టమొదటి సారిగా టిడిపి మహిళలకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చిందని మరి ఏ పార్టీ ఇవ్వలేదని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక చెంచలబాబు యాదవ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుకు నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ నియోజకవర్గ మహిళతో వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు, చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ 1986లో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగభాగం కల్పించారని దేశంలోని మొట్టమొదటిగా మన రాష్ట్రంలో నే అన్నారు. నారా చంద్రబాబు నాయుడు మహిళలు కుటుంబ ఆర్థిక పరిస్థితులలో వ్యాపారాలలో అత్యున్నత స్థాయిలో మహిళలు ఉండండాలని ద్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేశారన్నారు. జగన్ ప్రభుత్వం మహిళల మీద జరుపుతున్న అరాచక అత్యాచారాలు అన్యాయాలను దృష్టిలో ఉంచుకొని మళ్లీ టిడిపి ని గెలిపించుకొనే అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాష్ట్ర నియోజకవర్గ అభివృద్ధి తో పాటు మహిళలకు అత్యున్నత ప్రాధాన్యత గౌరవం దక్కాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాజీ ఎమ్మెల్యే బల్లి లేని వెంకట రామారావు ను అత్యధిక మెజార్టీ తో గెలిపించుకుంటామని పలువురు జడ్పీటీసీలు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కాకి ప్రసాద్, మైనార్టీ నాయకుల రియాజ్, బొజ్జ నరసింహులు యువ నాయకులు సందాని, ఓబుల్ రెడ్డి, రవీంద్ర బాబు, మాజీ ఎంపిటిసి కలివెల జ్యోతి, అరుణమ్మ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పేర్నాటి విజయమే మానుగుంట లక్ష్యం

విశాలాంధ్ర-కందుకూరు: తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా బరిలో ఉన్న పేర్నాటి. శ్యాం ప్రసాద్ రెడ్డి విజయం కోసం కందుకూరు నియోజకవర్గంలో మానుగుంట మహీధర్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్సార్ సీపీ నాయకులు కృషి చేస్తున్నారు. వాసవినగర్‌లో పట్టభద్రులను కలసి పేర్నాటీ శ్యాంప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు పచ్చిశెట్టి శివ,ముప్పవరపు కిషోర్, గణేషం గంగిరెడ్డి, షేక్ రఫీ, మురారిశెట్టి శ్రీకాంత్, యడల పాటిరంగారావు గుర్రం శింగయ్య కొత్తూరి శ్రీనివాసులు వేముల రాము గొల్లశ్రీను తుమ్మపూడి.సుబ్బయ్య చేవు శేషారావు తాతాలక్ష్మీనారాయణ కందగడ్ల వెంకటేశ్వర్లు తాళ్ళూరి వెంకన్న కనమర్లపూడిమురళీ అప్పలమధు కాకుమానివీరబ్రహ్మం గేరామనోహర్ జంగిలిధామస్ జి.నరసయ్య నగళ్ళనారయ్య షేక్ మస్తాన్ వలీ అంజిరెడ్డి చనమాలకోటేశ్వరరావు కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతి టీడీపీ తోనే సాధ్యం: టిడిపి

విశాలాంధ్ర - కావలి : మహిళల అభ్యున్నతి తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యమని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాలేపాటి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అంగన్వాడి సాధికారక అధ్యక్షురాలు అచంట సునీతలు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో మహిళా నేతలు, తెలుగు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భారీ కేకును కత్తిరించి వచ్చిన మహిళలందరికీ పంచిపెట్టారు. అనంతరం మాలేపాటి మాట్లాడుతూ మహిళామణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పార్లమెంటు అంగన్వాడి సాధికారత అధ్యక్షురాలు మల్లు స్వాతి రెడ్డి, నియోజకవర్గ లీగల్ సెల్ అధికార ప్రతినిధి గొట్టిపాటి మనోరమ, కావలి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, ఉపాధ్యక్షులు అమర జ్యోతి, ప్రధాన కార్యదర్శి పసుపులేటి పద్మ, కమతం ప్రసన్న, 18వ వార్డు మహిళా అధ్యక్షురాలు సువర్ణ లక్ష్మి, మహిళా నేతలు ఇనగంటి శాంతకుమారి, శ్రీలక్ష్మి, అశ్విని, జహెరా బేగం, తదితర తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు: స్థానిక ఏరియా వైద్యశాలలో అంతర్జాతీయ మహిళా దినో త్సవం వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ వేడుకలు ఏరియా వైద్యశా ల సూప రింటెండెంటు డాక్టర్ శకుంతల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కందుకూరు శాసన సభ్యు లు మానుగుంట మహీధర్ రెడ్డి ముఖ్యఅతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి విశేషకృషి చేస్తున్నా రని చెప్పారు. మహిళాలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. అనంతరం ఏరియా వైద్యశాలలోని మహిళా డాక్టర్లుకు , సిబ్బందికి మెమోంటో , శాలువలు అందించారు. ఈ కార్యక్రమంలో పిడికిటి వెంకటేశ్వర్లు , ఏరియా వైద్యశాల డాక్టర్ ఇంద్రాణి , డాక్టర్ ఆదిలాబాను , వైద్యులు , హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కందుకూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవంను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కందుకూరు నియోజక వర్గం టీడీపీ ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాల యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తిన చిట్టిబాబు , పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్య , మహిళలు పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో నేతలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు. నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, కందుకూరు పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, మండల మహిళా కమిటీల అధ్యక్షురాలు మన్నం శైలజ, గురజాల ఆంతోనమ్మ, జొన్నలగడ్డ రమణమ్మ, అధిక సంఖ్యలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

బిగ్ బాస్ ఆది రెడ్డిని కలిసిన వంటేరు

విశాలాంధ్ర - కావలి : బిగ్బాస్ సీజన్ 6 లోకి కంటెస్టెంట్ గా వెళ్లి టాప్ ఫోర్ లో నిలిచినటువంటి వరికుంటపాడు మండలానికి చెందిన ఆదిరెడ్డిని కావలి మాజీ శాసన సభ్యులు వైసీపీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి బుధవారం కావలిలోని ఆదిరెడ్డి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంగళరావు, సూరే మహదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు జీవనోపాధికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఇందిరా నగర్ కు చెందిన పేద మహిళ ఖాసింబీ అనే ఒంటరి మహిళ జీవనోపాధి నిమిత్తం సంస్థ శాశ్వత సభ్యులు రూ.10 వేలు నగదును బుధవారం అందజేశారు. స్థానిక సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంస్థ ద్వారా కుట్టు శిక్షణ, బ్యూటీషియన్ కోర్స్ పొందుతున్న మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు ఎం.అజిత్ బాబు, ఎం. చంద్రశేఖర్, నేలటూరి శివప్రసాద్ రెడ్డి పాల్గొని నగదు, బహుమతులు అందజేశారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని స్థానిక రెడ్ క్రాస్ భవనంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కావలి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు, వన్ మినిట్ స్టార్ మహిళ పోటీలు నిర్వహించారు. వివిధ రంగాలలో ప్రతిభావంతులైన మహిళలకు సన్మానం నిర్వహించారు. శ్రీ సాయి సేవా ట్రస్ట్ తరపున పొన్నగంటి మాధవి, జిల్లాస్థాయిలో ఉత్తమ సర్పంచ్ గా ఎంపిక కాబడిన బుర్రి శ్రీవేణి, కావలి విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ సంతోషమ్మ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజు భార్గవి లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యురాలు, లింగ సముద్రం మండలం జడ్పిటిసి డాక్టర్ నళిని పద్మ పాల్గొన్నారు.

కృష్ణపట్నం పోర్ట్ లో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అదాని కృష్ణపట్నం పోర్ట్ బుధవారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోర్ట్ లోని మహిళ ఉద్యోగులు కార్మికులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలైన వారికి ఆదాని కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ సంజయ్ కొత్త బహుమతులు ప్రధానం చేశారు .ముందుగా మహిళా ఉద్యోగులకు పుష్ప గుచ్చాలు మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. స్వయంకృషి తో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ,అపర్ణ, పద్మావతి, కనకలక్ష్మి,రేవతి, శ్రీదేవి,లలిత, సుజన, యాస్మిన్, సుకన్య అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్ ,మోహిత్ షేకావత్ ,రామానంద్ యాదవ్, హెచ్ ఆర్ డి జి ఎం, శ్రీనివాస్,ఎంజీఎం గంగా సతీష్, పుచ్చలపల్లి శ్రీనివాసులు, శివయ్య పాల్గొన్నారు.

కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలి: టిడిపి

విశాలాంధ్ర-కందుకూరు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు 27,28 వార్డులలో ఇంటింటి ప్రచారం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామ మల్లేశ్వరరావు,బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పార్లమెంటు తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి చుండూరి శ్రీను,32వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, 31వ వార్డు అధ్యక్షుడు ఆత్తంటి శివ, బిసి సెల్ నాయకులు గుమ్మా శివ, బోయపాటి శ్రీను, సాకినేని మనోజ్, పున్నరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా వస్తువులు బహుకరణ

విశాలాంధ్ర-కందుకూరు: మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ-2 తరుపున స్థానిక కందుకూరు , చాకిచర్లలోని బాలికల వసతి గృహాలకు 12 క్రాంప్టన్ సీలింగ్ ఫ్యాన్లు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ హేతేంద్ర , ఒంగోలు రీజనల్ హెడ్ అరుణ సుజిత , బ్రాంచి మేనేజర్ అమూల్య , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు: పట్టణంలోని కోవూరు రోడ్డులో తెలుగుదేశం పార్టీ నాయకుడు పువ్వాడి నరసింగరావు, రమాదేవి దంపతుల కుమార్తె శ్రీజ, పృథ్వీరాజ్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శాసనమండలిలో ప్రశ్నించే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-కందుకూరు: ఉద్యోగులు,కార్మికులు, దళితులు, రైతాంగం, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్య లను అధ్యయనం చేసి, ఆయా సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిని వేదికగా చేసు కొని వాటిని ప్రస్తావించి, పరిష్కారానికి ప్రయత్నించే పిడిఎఫ్ అభ్యర్థు లకు తమ ప్రజా సంఘాలు పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తున్నామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి తెలిపారు. మార్చి 13న జరుగుతున్న శాసనమండలి ఎన్నికలలో తూర్పు రాయలసీమ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డికి,టీచర్స్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోకిరెడ్డి బాబురెడ్డి ,పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రులు అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి , బి నాగరాజు, ఉత్తరాంధ్ర పట్టభద్రులు అభ్యర్థి డాక్టర్ కొరడ్ల రమాప్రభ లకి తమ ప్రథమ ప్రాధాన్యత ఓటును టీచర్లు, ఉద్యోగులు, దళితులు గ్రాడ్యుయేట్స్ అందరూ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్.డి గౌస్ బాషా, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గుండ్లతోటి మాధవమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం కందుకూరు మండల నాయకులు డిఎం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ వ్యవస్థ సుపరిపాలన, స్వపరి పాలన వ్యవస్థకు నాంది: కలెక్టర్

విశాలాంధ్ర - నెల్లూరు:ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తూ మనల్ని మనం పరి పాలించుకునే సుపరిపాలన, స్వపరిపాలన వ్యవస్థకు నాంది పలకడానికి పార్లమెంట్ వ్యవస్థ ఎంతో దోహదపడుతోందని జిల్లా కలెక్టర్ కె.వి.ఎస్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. మంగళ వారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని టౌన్ హాల్లో జరిగిన మాక్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి కలెక్టర్ చక్రధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తూ మనల్ని మనం పరిపాలించుకునే సుపరిపాలన, స్వపరిపాలన వ్యవస్థకు నాంది పలకడానికి పార్లమెంట్ వ్యవస్థ ఎంతో దోహదపడుతోందని, ఈ అత్యున్నతమైన పార్లమెంట్ వ్యవస్థ గురించి యువత తెలుసుకోవడం, అవగాహన చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. పార్లమెంట్ అంటే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, లోకసభ, రాజ్యసభ అని, ఈ మూడు అత్యున్నతమైన వ్యవస్థలు కలిపితే అది ఇండియన్ పార్లమెంట్ అన్నారు. ఈ వ్యవస్థ ఏర్పడిన నాటినుండి పార్లమెంట్ ద్వారా అమలౌతున్న చట్టాలన్నీ కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్క పౌరుడు కూడా దేశ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యే విధంగా అమలు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వామ్యం, ప్రాతినిధ్యం ఈ రెండు చాలా ముఖ్యమన్నారు. ఈ వ్యవస్థలపై యువతకు సంపూర్ణంగా అవగాహన కల్పించే లక్ష్యంతో మాక్ యూత్ పార్లమెంట్ కార్యక్ర మాలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తు న్నాయన్నారు. పార్లమెంట్ వ్యవస్థ లో అమలవుతున్న విధాన పరమైన అంశాలను ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే గమనించడంతో పాటు అవగాహన కల్పించు కోవాలని కలెక్టర్ సూచించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు ఆయా చట్ట వ్యవస్థల ద్వారా ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకోవడం, వాటిని అమలు చేయడం జరుగుతోందన్నారు. వీటి పై యువత అవగాహన చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు. వీటితో పాటు సామాజిక అంశా లపై అవగా హన కలిగి దేశం గర్వించదగిన విధంగా యువత మారాల న్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన 'యూత్ పార్లమెంట్' కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది.తొలుత కలెక్టర్ చక్రధర్ బాబు, స్వామి వివేకా నంద చిత్రా పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా యూత్ అధికారి మహేంద్ర రెడ్డి,సెట్నల్ సి.ఈ.ఓపుల్లయ్య, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ వెంకటే శ్వర రావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేశ్ కుమార్ ఈ కార్యక్ర మంలో పాల్గొని మాక్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని తెలిపా రు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలకు చెంది విద్యార్థులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బుధవారం రాత్రి వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం గ్రామంలో, బ్యాలెట్ కరపత్ర ప్రచారం కార్యక్రమంలో సిఐటియు,ఏపీ రైతు సంఘం సంఘం నాయకులు జీవీబీకుమార్, నల్లమోతు శ్రీహరి, సిఐటియు నాయకులు ఎస్.డి. గౌస్ బాషా, పర్రి భాస్కరరావు ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా పార్టీ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైసీపీ జిల్లా పార్టీ కార్యా లయం , మాగుంట లేఔట్ , నెల్లూరు నందు వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉత్తర భారత దేశ తిరుమల తిరుపతి దేవస్థానముల స్థానిక సలహా కమిటీ అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి మహిళలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నా తోటి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.ప్రస్తుత సమాజంలో మహిళల ప్రాధాన్యం రోజురోజుకీ పెరుగుతోండటం సంతోష దాయకం. పురుషులతో తీసిపోకుండా మహిళలు ప్రభుత్వ అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, మరోవైపు స్వయంకృషితో తాము ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న ప్రతి మహిళకు నా అభినందనలు. ప్రపంచంలోని అన్ని రంగాల్లో మహిళలు విజయవంతంగా దూసుకు పోతున్నప్పటికీ ఇంకా కొన్ని లోటుపాట్లున్నాయి. వాటిని అధిగమించాల్సిన బాధ్యత మనందరిపైనే ఉందన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలియ జేసేందుకు సంతోషిస్తున్నాను. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి రంగంలో మహిళలకు ప్రాధాన్యం పెరిగింది. రాష్ట్ర కేబినెట్ లో కీలకమైన హోం శాఖను ఒక మహిళకు అప్పగించారు. మహిళా సాధికారతను ప్రభుత్వం ప్రోత్సహిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్ పర్సన్ జయలక్ష్మి, ముస్లిం సంచార జాతుల రాష్ట్ర చైర్ పర్సన్ ఆసిఫా, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరక్టర్ మమతారెడ్డి , కార్పొరేటర్లు విజయ లక్ష్మి , దాసరి అమృత, సుజాత , జడ్పిటిసిలు, ప్రసన్న, స్వర్ణలత, శశిరేఖ , శ్రీలత, లక్ష్మి, పార్వతి, పద్మజా రెడ్డి, నాయకులు హరితారెడ్డి, భార్గవి తదితరులు పాల్గొ న్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర -లింగసముద్రం : మండల కేంద్రమైన లింగసముద్రం శివారు ప్రాంతంలో పేకాట ఆడు తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు పేకాట శిబిరంపై దాడులు చేసి పేకాట ఆడు తున్న 9 మందిని అదుపులో తీసుకొని వారి నుండి 15,500 రూపా యలు నాగతో స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో పేకాట కోడి పందాలు ఇతర జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు.

మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత పిలుపునిచ్చారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ , ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో బుధవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఏసి సుబ్బారెడ్డి స్టేడియం నుంచి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో క్రీడాకారులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ఎన్సిసి క్యాడెట్లు, వాకర్సు, మున్సిపల్ కార్పొరేషన్ మహిళ అధికారులు మరియు సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఏర్పాటుచేసిన హోలీ పండుగ వేడుకలలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 25వ తేదీ వరకు జరుగు క్రీడా పోటీలలో మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని, క్రీడలలో తమ సత్తా చాటాలని ఆకాంక్షించారు. మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఇచ్చి వారిని ప్రోత్సహించినట్లయితే మహిళలు అని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తారని తెలిపారు. మహిళల పట్ల కుటుంబ సభ్యులందరూ అండగా నిలిచి సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ ర్యాలీలో డిఎంహెచ్వో పెంచలయ్య, సెట్నల్ సీఈఓ పుల్లయ్య, వివిధ విభాగాల మహిళా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అంత ర్జాతీయ మహిళాదినోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని మండల సమా ఖ్య కార్యాలయం లో బుధవారం అంతర్జాతీ య మహిళా దినోత్స వం సందర్భంగా ఏ. పి. యం. కృష్ణ య్య ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాలలోని సభ్యులకు వివిధ రకాల మహి ళా ఆటల పోటీలు నిర్వహించి విజేత మహిళలకు బహుమ తులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏ.పి.యం. క్రిష్ణయ్య ప్రసంగించారు. ఈ సమావేశంలో మండ ల సమాఖ్య పదాధికా రులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, సి.సి.లు, ఏ.ఓ, ఏ. లు, మండలసమాఖ్య అకౌంటెంట్, సంఘసభ్య లు పాల్గొన్నారు.

పాలకుల మద్యం పాలసీని ప్రతిఘటిద్దాం..

స్త్రీ విముక్తి సంఘటన జిల్లా సభలో వక్తలు పిలుపు

విశాలాంధ్ర - నెల్లూరు: అంతర్జాతీయ మహిళా పోరాట దినం మార్చి 8 సందర్భంగా స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కమిటీ "మహిళల జీవితాల్ని విధ్వంసం చేస్తూ, శ్రామిక ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్న పాలకుల మద్యం పాలసీని ప్రతిఘటిద్దాం " అంటూ ఇచ్చిన పిలుపులో భాగంగా స్త్రీ విముక్తి సంఘటన నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ రీడింగ్ రూమ్ లో సభ జరిగింది.జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన 120 మంది మహిళలతోటి వీఆర్సీ నుండి గాంధీబొమ్మ వరకు గాంధీ బొమ్మ నుండి టౌన్ హాల్ వరకు మహిళా ప్రదర్శన జరిగింది. మద్యం ఉత్పత్తులను, అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని, స్త్రీల పై హింసను ప్రేరేపిస్తున్న మద్యాన్ని అరికట్టాలని, కుటుంబ జీవితాలను, సామాజిక వాతావరణాన్ని కల్లోల భరితం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మద్యం విధానపు రద్దుకై , స్త్రీలపై అత్యాచారాలను దాడులను ఖండిద్దాం , మహిళలపై అత్యాచారాలకు హత్యలకు కారణం అవుతున్న దోపిడి విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదాం , మహిళలు ఆత్మగౌరవంతో హుందాగా జీవించగలిగే నూతన ప్రజాస్వామ్య సంస్కృతికై ఉద్యమిద్దాం. పితృస్వామిక పీడన అణచివేతలకు వ్యతిరేకంగా సంఘటితమవుదాం, స్త్రీల పై హింసను పెంచి పోషిస్తున్న సినిమా, మీడియా, ఇంటర్నెట్ ప్రసారా లను వెంటనే నిలిపి వేయాలి అంటూ నిన దిస్తూ ప్లేకార్డులు చేబూని ప్రదర్శన చేశారు. నెల్లూరు టౌన్ హాల్ రీడింగ్ రూమ్ నందు జరిగిన సభకు స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యురాలు పి. జయమ్మ ఆహ్వానం పలకగా, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి. కొండమ్మ అధ్యక్షత వహించారు.అధితులు ప్రసంగించారు. రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి సునీత మాట్లాడుతూ పాలకుల ఆర్థిక సామాజిక రాజకీయ ప్రయోజనాలు సోదాహరణంగా వివరించారు. ఈ సభలో ఏఐఎఫ్ టి యు (న్యూ) నాయకులు ఎల్. లక్ష్మీరెడ్డి, స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. అజిత్ స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ . శ్యామల మాట్లాడారు ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆర్ రత్నమ్మ ,విజయ, రాజమ్మ, పిచ్చమ్మ, రిషిత, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు . బాల కళాకారులు మహిళా చైతన్య గీతాలు ఆలపించారు.

శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో వైసీపీ ముఖ్య నాయకుల సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో వైసీపీ ముఖ్య నాయకుల సమావేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగినది . ఈ సమావేశంలో పార్టీ ప్రాంతీయ సమన్వయ కర్త బాలినేని శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని ఈ ఎన్నికలలో ఎట్టి పరిస్థితులలో గెలవాలని అందుకోసం అందరూ కష్టపడి పనిచేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. మీ అందరి సహకారంతో ఓటర్ల నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు మనం చేర్పించిన ఓటర్లు అందరినీ కలిసి వారికి ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పరిపాలన , సామాజిక న్యాయం , అభివృద్ధిని వివరించి చెప్పి పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాల నుండి వైసీపీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరు ఉన్నత విద్యావంతులు, ప్రజలకు ఏదైనా చేయాలనే ఆసక్తి వున్నవారు, ఇలాంటి వారిని శాసనమండలి కి పంపించవలసిన బాధ్యత మనపై వుందని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీ ఏకగ్రీవంగా ఎన్నికయిన మేరిగ మురళి కి నా అభినందనలు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మనం చూస్తున్నామని వైసీపీ మీద ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనమే పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు..మంచి మెజారిటీతో ఎమ్మెల్సీ అభ్యర్థులైన శ్యాం ప్రసాద్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరినీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిమీద ఉందన్నారు. మీ అందరి సహకారంతో పెద్ద ఎత్తున ఓటర్లను నమోదు చేశారని ఇదే ఉత్సాహంతో ఓటు నమోదు చేసుకొన్న ప్రతి ఒక్కరిని పోలింగ్ బూత్ కు వెళ్ళి మన అభ్యర్థులకు ఓటు వేసేలా చేసే బాధ్యత కూడా మనమీదే ఉందనే విషయం మనం గుర్తుంచుకోవాలి అన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెండు శాసనమండలి స్థానాల్లో విజయం మనదే ఐదు రోజులు సమయం మాత్రమే ఉంది ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ఈ విజయం 2024 ఎన్నికల్లో జిల్లాలో10కి 10 సాధించేలా ఉండాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి ఎన్నికల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఉపాధ్యాయ స్థానాల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి చేరువయ్యామని, అధికారం లేకపోతే అనేక ప్రాంతీయ పార్టీలు పుట్టి మధ్యలోనే కనుమరుగయ్యాయన్నారు. వైసీపీ అధికారంలోకి రాకపోయినా ఐదు సంవత్సరాల పాటు ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసి అధికారంలోకి వచ్చిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది .రాష్ట్ర ప్రజలందరూ వైసీపీ పట్ల అభిమానం మక్కువ చూపుతున్నారు. పేర్నేటి శ్యాంప్రసాద్ రెడ్డి శాసనసభ టిక్కెట్ కోసం చివరి వరకు ప్రయత్నించారు. కానీ అవకాశం దక్కలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తించి శాసన మండలి టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పని చేస్తున్న పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని ప్రతిరోజూ మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. చంద్రబాబు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ఆ పార్టీని ప్రజల గుర్తించే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక పిలుపు ఇస్తే దేశంలో ఉన్న పారిశ్రామిక దిగ్గజాల తో పాటు ఇతర దేశాల్లో ఉన్న దిగ్గజాలు మొత్తం పారిశ్రామిక సదస్సుకు వచ్చారు పారిశ్రామికవేత్తలు అందరూ జగన్ అంటే జోష్ అంటూ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు . చదువుకున్న ప్రతి ఒక్కరూ వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, కార్యకర్తలు, నేతలు ఎటువంటి అనుమానం పడకుండా ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. మనం సాధించబోయే విజయం 2024 ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10 కి 10 స్థానాల్లో విజయకేతనం ఎగరవేసేలా ఉండాలని మంత్రి కాకాణి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బీద మస్తాన్ రావు, గురుమూర్తి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ , మహిధర్ రెడ్డి కిలివేటి సంజీవయ్య , శాసనమండలి సభ్యులు బల్లి కల్యాణ్ తుమాటి మాధవ రావు , మేరిగ మురళీధర్ వెంకటగిరి సమన్వయ కర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి , రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు , జిల్లా కార్పొరేషన్ చైర్మన్లు , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా

మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -లింగసముద్రం : మహిళా దినోత్సవ వేడుకలు మండల సమాఖ్య అధ్యక్షురాలు బేరి రమణమ్మ అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లా డుతూ మహిళలు పొదుపు సంఘాల వలన ఆర్థికాభివృద్ధి సాధించడం జరిగిందని, ప్రతి మహిళ తన కుంటుంబంలో విద్యకు ప్రాముఖ్యత నిచ్చి విద్యావంతులను చేసినప్పుడే ఇంకా అభివృద్ధి సాదించుటకు అవకాశ ఉందన్నారు. మహిళలకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎపియం సింహాద్రి సిసిలు నారాయణమ్మ జయంతి,మాధవ్ ,మాదవరావు పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspaper, TV)

Declaration About Criminal Cases
(As per the Judgment 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Publice Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **BABU REDDY POKKIREDDY,** H.No.27-10-553, Saraswathi Nagar, Near NTR Nagar, Nellore-524002
Name of the Political Party : **Indipendant,**
Name of Election : **Teachers Council Constituuency of Andhrapradesh.**
Name of the Constituency : **Prakasam, Nellore, Chittoor**

I, **BABU REDDY POKKIREDDY** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

	1.	2.	3.	4.	5.
(a) FIR No. With name and Address of Police Station Concerned	96/2022, GOVERNERPETA PS, VIJAYAWADA.	123/2022 DARSI PS, PRAKASAM DISTRICT	251/2020, CHILAKALAPUDI PS, KRISHNA DISTRICT	469/2018 SATYANARAYANA PURAM PS, VIJAYAWADA.	214/2017 MUVVALAVANI PALEM PS, VISAKHAPATNAM
(b) Case No. With Name of the Court	Not Filed in the Court	Not Filed in the Court	Not Filed in the Court	Not Filed in the Court	Not Filed in the Court

In the case of election to Council of states or election to Legislative Council by **Andhrapradesh State Legislative Council** mention the election concerned in place of name of constituency.

Note : (i) Details should be given separately for each case in separate rows.
(ii) The Matter in newspapers should be in font size of atleast 12.

BABU REDDY POKKIREDDY,
S/o P. Subba Reddy,
H.No.27-10-553, Saraswathi Nagar,
Near NTR Nagar, Nellore-524002
Cell. 94903 00650

షేక్ కరిముల్లా వైసీపీకి రాజీనామా

విశాలాంధ్ర - నెల్లూరు: తాను 2021 జనవరి 12 తేదీన వైసీపీలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరానని ఇటీవల జరిగిన కొన్ని అనివార్య కారణాలవల్ల వైసీపీలో ఇమడలేక ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నాని ఇప్పటి వరకు ఆ పార్టీ లో తనకు సహకరించిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు షేక్ కరిముల్లా పేర్కొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల స్లిప్పులను ఈనెల 8 వ తేదీలోపు నూటికి నూరు శాతం పంపిణీ ముగించాలని జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్ బాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి చిత్తూరు-నెల్లూరు-ప్రకాశం పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈనెల 8 వ తేదీ బుధవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు ఓటర్ స్లిప్పులను బి ఎల్ ఓ ల ద్వారా నూటికి నూరు శాతం పంపిణీ ముగించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల డీటీలు, తహసీల్దారులు సూక్ష్మంగా సమీక్షిస్తూ గంట గంటకు తనకు నివేదిక అందజేయాలన్నారు. ఇంకా కొన్ని మండలాల పంపిణీలో వెనుకబడి ఉన్నాయన్నారు. ఓటర్ స్లిప్పులు పంపిణీలో అలసత్వం వహిస్తే ఏబిఎల్ ఓను సస్పెండ్ చేయనున్నట్లు హెచ్చరించారు. డివిజనల్ అధికారులు ఈ అంశాన్ని ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల పంపిణీ సామాగ్రిని పోలింగ్ కేంద్రాల వారిగా వేరువేరుగా పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ పెట్టెలు, ఓటర్ల జాబితా మార్క్ చేసిన ప్రతులు, ప్రిసైడింగ్ అధికారి పుస్తకం వివిధ రకాల కవర్లు అన్ని ఒకసారి పరిశీలించాలని ప్రతి ఒక్కటి లెక్క ప్రకారం ఉన్నాయో లేదో సరి చూసుకోవాలన్నారు. ఏ పత్రాలు కూడా కొరత లేకుండా వ్యక్తిగత శ్రద్ధ వహించాలన్నారు. ఈ నెల 12వ తేదీ నాటికి పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అంతర్జాల సౌకర్యం వంటి సదుపాయాలు అన్ని సమకూర్చాలన్నారు. ఈనెల 9 వ తేదీన పిఓలు ఎపిఓ లకు రెండవ విడత ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్‌ఓ వెంకటనారాయణమ్మ, డివిజనల్ అధికారులు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు

- 28కేసులు నమోదు 1,37, 500 రూ జరిమానా విధింపు

విశాలాంధ్ర - వరికుంటపాడు(పొదలకూరు): మండలం లోని విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోట శ్రీవాణి సర్కిల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.వీర య్య సమక్షంలో పలు గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు 33 బృందాలుగా విడిపోయి మండలంలోని పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా విద్యుత్ వినియో గిస్తున్న వారిపై 28 కేసులు నమోదు చేసి 1,37,500 రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా 8 విద్యుత్ మీటర్లు ట్యాంపరింగ్ కేసులు, 4విద్యుత్ మాల్ ప్రాక్టీస్ కేసులు, 6మీటర్లు లేకుండానే డైరెక్ట్ గా స్తంభం నుండి మీటర్ లేకుండా 10మంది అదనంగా లోడును వాడుకుంటూ ఉండడంతో కేసులు నమోదు చేసి 1,37, 500రూపాయలు జరిమానా విధించారు. ఈ దాడుల్లో కందుకూరు డివిజన్ లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు,లైన్ ఇన్స్పెక్టర్లు, పోర్ మెన్ లు, లైన్మెన్ లు, విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళా ప్రోత్సాహమే దేశ అభివృద్ధికి సూచిక

విశాలాంధ్ర - కావలి : మహిళా ప్రోత్సాహమే దేశ అభివృద్ధికి సూచిక అవుతుందని బహుజన లీడర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. బుధవారం పట్టణం లోని స్థానిక బిపిఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం కేపీఎస్ విద్యుత్ శాఖ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిబాపూలే రమాబాయి అంబేద్కర్, సావిత్రిబాయి పూలే ల చిత్రపటాలకు పూలమాలలు వేసి క్యాండిల్ వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ బిపిఎస్ జ్ఞాపికలు అందజేశారు. బిపిఎస్ జిల్లా అధ్యక్షులు పుష్పాంజలి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, దేశ భవిష్యత్తు నిర్ణయించడంలో మహిళల పాత్ర ఎక్కువగా ఉండాలని, మహిళలకు కీలకంగా పని చేయాలని అన్నారు. ఇదే కార్యక్రమంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న జె వీరభద్రా చారి తనకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యక్రమంలో పాల్గొని వారందరినీ కోరారు.

అపోలో హాస్పిటల్‌లో ఉమెన్స్ డే సందర్భంగా డెక్సా స్కానింగ్ మిషన్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: డెక్సా స్కానింగ్ పరీక్షను ముఖ్యంగా ఎముకలు బలంగా ఉన్నాయా? లేదా బలహీనంగా ఉన్నాయా? అని గుర్తించడానికి ఉపయోగిస్తారు. ఈ డెక్సా స్కానింగ్ ద్వారా ఎముకల్లో కాల్షియం, ఫాస్పేట్, మినరల్స్, కొవ్వు శాతం తగిన మోతాదులో ఉన్నాయో లేదో గుర్తించవచ్చు. ఈ స్కానింగ్ ముఖ్యంగా ఎముకలు బలహీనతను తద్వారా వచ్చే సమస్యలను గుర్తిస్తుంది. ఈ పరీక్షను ఆడవాళ్లకి మెనోపాజ్ సమయంలో మరియు ఎక్కువ మోతాదులో మద్యం తీసుకునే వాళ్లకి, విటమిన్ డి లోపం ఉన్న వాళ్లకు, స్టెరాయిడ్స్ ఎక్కువ రోజులు తీసుకొన్నవాళ్లకి, ఆర్థరైటిస్ సమస్య ఉన్న వాళ్లకి చేస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామ్ సతీష్, సిఈఓ నవీన్, ఆపరేషన్ హెడ్ బాలాజీ, హెచ్ ఓడి డాక్టర్ గాయత్రి, డాక్టర్ ప్రమేష్, డాక్టర్ షబానా, డాక్టర్ అర్పిత తదితరులు మాట్లాడారు. నెల్లూరు ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగం చుకోవాలని కోరారు. అతి తక్కువ ఖర్చుతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవచ్చు.

ఎన్జీవోస్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు తాలుకా ఎన్ జి ఓస్, మహిళా అధ్యక్షురాలు ఎం.మాధవి, రాపూరు తాలుకా అధ్యక్షులు తోట మల్లికార్జున, సభ్యులతో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు దర్గామిట్టలోని ఏపిఎన్జీఓస్ భవనంలో జరిగిన మహిళా దినోత్సవ ఉత్సవాల సందర్భంగా రాపూరు తాలూకా మహిళా చైర్మన్ యం.మాధవి, కస్నిస్సర్ల, హరిత, జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, జిల్లా మహిళా చైర్మన్ చిన్నమ్మ జిల్లా కన్వీనర్ శారద, రాపూరు తాలుకా అధ్యక్షులు తోట. మల్లి ఖార్జున రావు, కార్యదర్శి చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షు డు నల్లగుంట.మధు తదిత రులు పాల్గొన్న కార్యక్రమము లో రాపూరు తాలుకా ఎన్జిఓస్ అధ్యక్షులు తోట.మల్లికా ర్జున మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు ఒక గొప్ప స్థానం ఉందని, ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితం లో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారని, వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం ఇస్తున్నారని, అలాంటి స్త్రీమూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచా య తీ బిట్ 3 సచివాలయ పరిధిలోని మసీదు పేట గ్రామంలో బుధవారం బీజేపీ వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్.ఎస్.ఎస్.ఆర్ నాయు డు ఆదేశాలతో బీజేపీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థిగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత (1) ఓటు ను వెయ్యాలని, ఉపాధ్యాయుల ఎంఎల్సీ అభ్యర్థిగా కుట్ల బోయిన బ్రహ్మానందంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ఓట్ల అభ్యర్థిస్తూ కరపత్రాలను పంచి ప్రచారం చేశారు.

ఎల్లప్పుడూ భద్రత కలిగి ఉండాలి: సిఐఎస్ఎఫ్ సంజయ్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆదాని కృష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు కార్మికులు ఎల్లప్పుడూ భద్రతతో మెలగాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ సంజయ్ కొత్త పేర్కొన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత వారోత్సవాల్లో మాత్రమే భద్రత గా ఉండడం కాదని ఎల్లవేళలా భద్రతతో మెలగాలని ఆయన ఉద్యోగులకు కార్మికులకు సూచించారు. అదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. భద్రతా వారోత్సవాల ఐదవ రోజు ఐదు కిలోమీటర్ల ర్యాలీలో ఉద్యోగులు కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతా చర్యలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్, శ్యా సేఫ్టీ హెడ్ రామకృష్ణ వివిధ విభాగాల హెడ్ ఓ డి లు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన ఎమ్మెల్యే మాజీ పీఏ ప్రభాకర్

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాజీ పీఏ ప్రభాకర్ మంగళవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. వైసీపీలోనే తన ప్రయాణమని పేర్కొన్నారు. మాజీ మంత్రి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సాజిద్ భాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

వైభవంగా స్వామి వారి చక్రస్నానం

విశాలాంధ్ర-బిట్రగుంట: ఈనెల రెండవ తేదీ నుండి కొండ బిట్రగుంటలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామి వారికి తిరుమల తిరుపతిలో మాదిరిగా చక్రస్నానం ఘట్టాన్ని శాస్త్ర వేత్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం లోని కళ్యాణ మండపంలో ఉభయ కర్తలు మన్నెమాల సుకుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులకు శంఖు, చక్రాలకు పుష్కరిణిలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్యచక్ర స్నానము చేయించారు. ఈ సందర్భంగా పండితులు వేద పారాయణం చేస్తూ పిదప రోజులు పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించి నంత పుణ్యఫలం చక్రస్నానం అనంతరం ఆ జలాన్ని ధరించిన భక్తులకు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రెడ్ క్రాస్ (శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ వారి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రెడ్ క్రాస్ ఇంచార్జ్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు అధ్యక్షతన ఘనంగా జరిపారు. ముందుగా రెడ్ క్రాస్ సంస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్, అమెరికన్ రెడ్ క్రాస్ ను స్థాపించిన క్లారా బార్టన్ పొటాలు కుంకుమ సుభూషిత సంఘసేవిక, స్వాతంత్ర సమరయోధురాలు ఫోటోలకు పుష్పమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగులైన విద్యార్థినులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి వేదికనలంకరించిన పెద్దలు, ఉపాధ్యాయులు, ప్రముఖ మహిళలు, రెడ్ క్రాస్ జీవిత కాల సభ్యుల అభినందనలు అందుకున్నారు. షేక్ పర్వీన్, తలసేమియా కో ఆర్డినేటర్, పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం సబ్ కమిటీ మెంబర్ గంధం మంజులమ్మ, స్వాక్లిక్ సెంటర్ నిర్వాహకులు ... రెడ్ క్రాస్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ మెంబర్ దారా పు ప్రకాష్ ప్రతిపాదించగా సమావేశం ఆమోదించింది. ... ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, రెడ్ క్రాస్ సిబ్బంది హాజరయ్యారు.

కంచర్ల శ్రీకాంత్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి: టిడిపి

విశాలాంధ్ర - కలువాయి : ఈ నెల 13వ తేదీ జరుగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని వెంకటగిరి మాజీ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఓటర్లను అభ్యర్థించారు. పట్టభద్రుల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. పట్టభద్రుల ఎక్కడ ఉన్న వచ్చి రాష్ట్ర పునర్నిర్మాణంలో తమ వంతు ప్రయత్నం చేయాలని పట్టభద్రుల అందరూ పాల్గొని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ లోహిత్, మండలాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ విజయ భాస్కర్ రెడ్డి, మండల ఐ టీడీపీ అధ్యక్షులు ముక్కు సూర్య గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీలో కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: భారత ప్రభుత్వం సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ను పురస్కరించుకొని స్థానిక ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలకు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, నెల్లూరు నగర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో క్రీడాకారులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ఎన్సిసి క్యాడెట్లు, వాకర్స్, మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధికారులు, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఏర్పాటుచేసిన హోలీ వంటగ వేడుకలలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 25వ తేదీ వరకు జరుగు క్రీడా పోటీలలో మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని, క్రీడలతో తమ సత్తా చాటాలని ఆకాంక్షించారు. మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్య్రం ఇచ్చి వారిని ప్రోత్సహించినట్లయితే మహిళలు అని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తారని తెలిపారు. మహిళల పట్ల కుటుంబ సభ్యులు అందరూ అండగా నిలిచి సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ ర్యాలీలో డిఎంహెచ్ఓ పెంచలయ్య, సెట్నెల్ సీఈఓ పుల్లయ్య, వివిధ విభాగాల మహిళా అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం, ఆరోగ్యం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో అంతర కళాశాల పోటీలు జరుగుతున్నాయి. ఈ క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జీఎం సుందరవల్లి మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం పెరగడం తో పాటు శారీరక దృఢత్వం ఆరోగ్యము అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అంతే కాక క్రీడల వలన విద్యార్థులలో స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం క్రీడల అభివృద్ధి కొరకు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గల కొంత ఎకరాల గ్రౌండును బాగు చేయించారు. మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించి క్రీడల అభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు. ఈ అంతర కళాశాల క్రీడా పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ క్రీడలలో తమ ప్రతిభను కనపరిచారు. ఈ క్రీడా పోటీలలో పురుషుల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్స్ గా కెమిస్ట్రీ విద్యార్థులు, మహిళా విభాగంలో ఓవరాల్ ఛాంపియన్స్ గా మేనేజ్మెంట్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీఎం సుందరవల్లి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి విజయ ఆనంద్ కుమార్ బాబు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ కె సునీత, విశ్వవిద్యాలయ టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఉత్సాహపరిచారు.

మహిళా దినోత్సవ సందర్భంగా అంధుల పాఠశాలకు చేయూత

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నెల్లూరు బ్రాంచ్ మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో నెల్లూరులోని విశ్వ భారత అంధుల పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు బియ్యము ఇతర వస్తువులు అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మహిళా విభాగ కోకన్వీనర్ కనపర్తి మధుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజనల్ హెడ్ ప్రసన్న రాజు మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో ముందున్నారని బ్యాంకింగ్ రంగంలో కూడా అత్యధికంగా మహిళా ఉద్యోగులు ఉండటం ఒక విశేషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్ యూనియన్ నాయకులు ఉదయ్ సింగ్, మహబూబ్ బాషా, సుమన్, సుష్మిత, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంద ర్భంగా రాపూరు పట్టణం లోని పొదలకూరు రోడ్ లో మార్కు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మార్కు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ మాట్లాడుతూ తాటి బోయిన విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా శక్తి ఆంధ్ర ప్రదేశ్ సూతన అగ్రికల్చర్ ప్రాజెక్టు చరణ జరిగిందని ఈ సమస్త ద్వారా ఆంధ్ర ప్రదేశ్ వంటి అన్ని జిల్లాలలో అన్ని మండలాలలో ఆదివాసుల అన్ని గ్రామాలలో మహిళా సంఘాలలో శాఖలుగా ఏర్పాటు చేసి ఈ శాఖల ద్వారా మహిళలు ఎదుర్కొనే సమస్యలు విద్య, వైద్య ఆరోగ్య పట్ల వాళ్ల వివక్ష పట్ల నిరంతరం సహాయంలో వాటిని ఎదుర్కొనే అనేక సమస్యల పట్ల ఈ సంస్థ రాష్ట్ర స్థాయిలో పని చేయ దానికి ఏర్పాట్లు అన్నీ కూడా చేసామని దిగిరు పాటిశ్రీనివాస జనాభా ఎవరైనా ఇంట్రెస్ట్ ఉన్న ఓయన మహిళలు ఈ సంస్థ లో భాగస్వాములు అయ్యి ఈ సమస్త ద్వారా మహిళా శక్తి సేవల చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఎన్ జి ఓ సంస్థ డాక్టర్ లక్ష్మి, గూడూరు సిఐ విజయ్ కుమార్, అడ్వకేట్ ఎన్ అను పమ, ప్రముఖ సామాజిక వేత్త చేమూరు కోటేశ్వరావు, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఆట్లా సీటీ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఆదూరి రత్నం పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

విశాలాంధ్ర-మర్రిపాడు: జిల్లా ఆధ్వర్యంలో మర్రిపాడు యుటిఎఫ్ భవన్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో ఉత్సాహంగా పాల్గొన్న మండల స్థాయిలో మహిళామణులను యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ విలువైన సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుకుకోటేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు జి. వి వలపతి శర్మ ప్రధాన కార్యదర్శి వి. వి.శేషులు, సీనియర్ రాష్ట్ర నాయకులు ఏ హెచ్ శ్రీహరి,మండల సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్,నాయబ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూజారుహెల్,సుధాకర్ లు పాల్గొన్నారు.

ఎంపీ ఆదాల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం సాయంత్రం పదారు పల్లి వీధుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ తరఫున ఉపాధ్యాయ, పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పంట్రశేఖర్ రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పదారుపల్లి వీధుల్లో ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థిం చారు. ఓటర్లు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థు లు ఉన్నత విద్యావంతులు, సత్ప్రవర్తన కలిగిన వారెంతగానో సానుకూల స్పందన లభిస్తోందన్నారు. ఇద్దరూ మంచి మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం సందడిగా సాగింది. కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, మొయిళ్ళ సురేష్ రెడ్డి, పాముూరు మల్లికార్జున రెడ్డి, పుల్లారెడ్డి ఈ కార్యక్రమంలో ప్రధాన భూమిక వహించారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు అవినాష్, అశోక్, నూనె మల్లికార్జున యాదవ్, మోహన్, సుధాకర్, రియాజ్, డివిజన్ ఇంచార్జులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కంచర్ల గెలుపే ధ్యేయం: టిడిపి

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎంఎల్ సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు కోసం టిడిపి కలువాయి మండల పరిశీలకుడు, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొంపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో కలువాయి మండలం లోని 39,40 బూతులలో పట్ట భద్రు ల ఇంటింటికి వెళ్లి కంచర్ల శ్రీకాంత్ కి పుచ్చత ఓటు ను మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రఘురెడ్డి మా ట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఇంచార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల తో కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు కృషి చేసి మెజారిటీ తో గెలిపించాలని రఘురెడ్డి పట్టభద్రులను కోరారు. ... వైసీపీ అభ్యర్థికి ఓటు వేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఓట్ల అభ్యర్థిస్తూ కర పత్రాలను పంచి ప్రచారం చేశారు.

వైసీపీ నాయకుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - వరికుంటపాడు: కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కొట్టు రూపాయల నిధులతో పేదవారికి అండగా నిలిచిన శ్యామ్ ప్రసాద్ రెడ్డి వంటి నేతను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో సంక్షేమానికి బాటలు వేసిన జగన్ కు అండగా ఉండా మని వైసీపీ సీనియర్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని పోలినేనిపాలెం, రోళ్లపాడు గ్రామాల్లో మంగళవారం పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమర్నాథ్ ఎంపీటీసీ చింతలపూడి వీరరాఘవ రోళ్లపాడు వైసీపీ యువనేత నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తూర్పు రాయల సీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి మద్దతుగా వైసీపీ సీనియర్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ... ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అనుమోలు సుబ్బారావు,కుంచాల ప్రసాదు, అనుమోలు వెంకట స్వామి, శివరామిరెడ్డి, మార్లాల వెంకటేశ్వర్ రెడ్డి, అనుమోలు లక్ష్మీనర సింహం, భూమిరెడ్డి మాల కొండారెడ్డి, పిల్లి వెంకటేశ్వర్లు, గుత్తా అంజనేయులు, నక్కా లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - వరికుంటపాడు: మండలంలోని వరికుంటపాడు పారెం గ్రామం లో జరుగు తున్న ఉపాధిహామీ పనులను ఏపీఓ నసీర్ బాషా బుధవారం తనిఖీ చేశారు. కూలీల మస్టర్లు చేసిన పనిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన కొలతల మేర పనులు చేయాలన్నారు. కొలతల ప్రకారం పనులు చేస్తే వేతనాలు ఉంటాయని తెలిపారు. పనికావాలని ప్రతిఒక్కరూ మండలం ముందు డిమాండ్ నోటీస్ ఇవ్వాలని అన్నారు. కూలీలను సకాలంలో ... చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ దండబోయిన కిషోర్ పాల్గొన్నారు.

గిరిజన మహిళలకు ఘనసన్మానం

విశాలాంధ్ర - బిట్రగుంట: అణగారిపోతున్నగిరిజనప్రజలహక్కులకోసం అలుపెరగని పోరాటం చేస్తున్న పుడ్ హెల్ప్ గిరిజనసమాఖ్య సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవ సందర్భంగా బుధవారం మహిళా సమాఖ్య సన్మానించారు. దళిత సంఘర్ష సమితి జిల్లా అధ్యక్షుడు కెడ్డిపల్లి ఒకప్రకటనలో తెలిపారు. ... ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

వామపక్షాలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి: సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మార్చ్ 13వ తేదీ జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షాలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు సయ్యద్ సిరాజ్ ఓటర్లను కోరారు. వామపక్షాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజు, బాబురెడ్డి, పొత్తుల బాబు రెడ్డి లను గెలిపించాలని ఆజాద్ సెంటర్ లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ నేడు వైసిపి పరిపాల నలో టీచర్స్, విద్యార్థులు, నిరుద్యో గులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, ... ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు అబిద్ అహ్మద్, గోపాల్, సర్దార్, లతీఫ్ అహ్మద్, హాజీ అలీ, అహ్మద్, రఫీ, వెంకటేశ్వర్లు, జగదీష్, మాబు పాల్గొన్నారు.

పలువురు మహిళలకు సత్కారం



విశాలాంధ్ర - నెల్లూరు (కల్చరల్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓల్డ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సత్కారంలో మహిళా సంఘం నాయకురాలుగా ఎన్నో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసినటువంటి విసోతమ్మ, సర్పా, సెలు, మహేశ్వరమ్మలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండి పోరాడవలసిన సమయం ఆసన్నమైందని ముఖ్యంగా రాజకీయంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ఈ ప్రభుత్వాలు పైన పోరాడ చేయాలనే కావాలని అన్నారు. అలాగే ప్రస్తుతం సమాజంలో ఎక్కడ చక్కిన మహిళలపై దాడులు ఎక్కువ అవుతున్నాయని వాటిని నివారించేందుకు ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేసింది కానీ అవి అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని వారి విమర్శించారు. రాజకీయంగా మహిళలకు రిజర్వేషన్లు పేరుతో సర్పంచులుగా కానీ వార్డు సభ్యులుగా కానీ లేదా మరి ఇతర పదవుల్లో ఉన్న పేరుకు వారు ఐనప్పటికీ అంతరార్థంగా మాత్రమే ఉండటం చాలా బాధాకరంగా ఉందన్నారు. ... ఈ సందర్భంగా నాన్న సత్కరించారు.

ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-బిట్రగుంట: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ నిర్వహణ ఇలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్య సిబ్బందికి క్రీడలలో గెలుపొందిన సిబ్బందికి ప్రతిభా పురస్కా రాలతో పాటు బహుమతులను ప్రదానం చేసినట్లు కోవూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సీమతకుమారి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ఆమోదంతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి రథం పడిపోవడానికి కారణం పాలకమండలి నిర్లక్ష్యం: జనసేన

విశాలాంధ్ర - బిట్రగుంట: ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక మొట్టమొదట రథం తగలబడిందని, కావలి నియోజకవర్గంలో ఎంతో ప్రఖ్యాతి గాంచిన కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ రథం, ఆ తరువాత ఎన్నో గుడి లలో రథాలను తగలబెట్టి సంగతి అందరికీ తెలిసిందే... ఈ కార్యక్రమంలో జనసేన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, నాయకులు అల శ్రీనాథ్, శ్రీనయ్య, అవినాష్రెడ్డి సుధాకర్, సుధీర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో చిన్నచిన్న పొరపాట్లు సహజం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బిట్రగుంట: వేలాది భక్తుల పాల్గొనే బ్రహ్మోత్సవాలలో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతుంటాయని కావాలని ఎవరు ఉద్దేశ్య పూర్వకంగా చేయరని శ్రీవారి కృపాకటాక్షాలు భక్తులపై ఉన్నాయని రథం ప్రమాదానికి గురియిన ఉత్సవమూర్తులకు గాని రథంపై ఉన్న వారికి గాని ఎటువంటి ప్రమాదం జరగలేదని ఎమ్మెల్యే రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. ... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని స్థానిక ఏరియా హాస్పిటల్ వద్ద పవన్న అన్నం అండ కార్యక్రమం ద్వారా బుధవారం 230వ రోజు నిరుపేదలకు జనసేన నేత సిద్ధు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడుతూ సృష్టిలో మహిళ గురించి ఎంతో గొప్పగా చెప్పడం జరిగిందన్నారు.